గుట్టుగా నెమళ్ల గుట్ట కబ్జా

- రూ.16.37 ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వెంచర్ల ఏర్పాటు
- ప్లాట్లు చేసి, నకిలీ ఇంటినంబర్లతో రూ.లక్షల్లో విక్రయం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు


నెమళ్లగుట్టపై ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు

యాచారం: రంగారెడ్డి–నల్లగొండ జిల్లాల సరిహద్దు ప్రాంతం.. ప్రముఖ వ్యాపార కేంద్రం.. నాగార్జునసాగర్–హైదరాబాద్ రహదారి పక్కనే ఉన్న మాల్ కేంద్రంలో రూ.50కోట్ల ప్రభుత్వ భూమికి రక్షణ కరువైంది. రూ.కోట్లాది విలువ జేసే ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. నాగార్జునసాగర్–హైదరాబాద్ రహదారి పక్కనే మాల్ కేంద్రంలో సర్వే నంబరు 640లో మొత్తం 21.37 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ గుట్టపైన నెమళ్లు అధికంగా ఉండటం వల్ల స్థానికులు ఈ ప్రాంతాన్ని నెమళ్లగుట్టగా పిలుస్తారు. మొత్తం 21.37 ఎకరాల ప్రభుత్వ భూమిలో గతంలోని ప్రభుత్వాలు పలువురికి 5ఎకరాల అసైన్డ్ పట్టాలిచ్చింది. ఇంకా 16.37 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిలో సగానికి పైగా బండరాళ్లతో కూడిన గుట్ట, మిగితాది మైదానంగా విస్తరించి ఉంది. పలువురికి 5 ఎకరాల అసైన్డ్ పట్టాలిచ్చిన ఏళ్ల కిందట సాగు చేశారే తప్పా ప్రస్తుతం ఆ రైతులెవరూ సాగులో లేరు. స్థానిక రాజకీయ నేతల అండదండలతో కొందరు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి రూ.కోట్లాది విలువ జేసే ప్రభుత్వ భూమిని కాజేయాలని చూస్తున్నారు.

రియల్ వ్యాపారుల కన్ను..

ఈ భూమి చుట్టూ ఉన్న పట్టా భూములను కొనుగోలు చేసిన రియల్ వ్యాపారులు అంచునే ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ వెంచర్లు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. గుట్టపై నుంచి మట్టిని సైతం ఎత్తుకెళ్లి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. కొందరైతే విక్రయాలు జరిపిన ప్లాట్లకు గ్రామ పంచాయతీ పేరు మీద నకిలీ ఇంటి నంబర్లు సృష్టించి ఇంటి నిర్మాణాల కోసం బ్యాంకుల్లో రూ.లక్షలాది రుణాలు పొందారు. ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణపై మాల్‌లో జోరుగా చర్చలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

ఆక్రమణపై ఎమ్మెల్యే, కలెక్టర్‌కు ఫిర్యాదు..

మాల్‌లోని నెమళ్లగుట్ట ఆక్రమణ, కబ్జాల పర్వంపై స్థానికులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరీష్‌కు ఇటీవల ఫిర్యాదులు చేశారు. రూ.50 కోట్లకు పైగానే విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాకు పాల్పడి కుదిస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. సాగర్‌రోడ్డుపై ఉన్న మాల్ వ్యాపార కేంద్రాన్ని ప్రత్యేక మండలంగా గుర్తించాలని కొన్నేళ్లుగా డిమాండ్ ఉంది. అలాగే నెమళ్లగుట్టపై ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జానుంచి కాపాడాలని, మాల్‌లో పశువుల సంతకు కూడా స్థలాన్ని కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం



మాల్ కేంద్రంలోని సర్వేనం 640లోని 16.37 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా, ఆక్రమణలపై ఫిర్యాదులు వచ్చాయి. త్వరలో నెమళ్లగుట్టను పూర్తిగా సర్వే చేయించి చుట్టూ హద్దులు పాతి, శాశ్వతంగా ఇనుప కంచె నిర్మిస్తాం. ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు తెలితే బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. ఎంతటివారినైన ఉపేక్షించేది లేదు. ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు వచ్చాయి. కంచె నిర్మాణం కోసం కావాల్సిన నిధుల మంజూరుకు ఇబ్రహీంపట్నం ఆర్డీఓకు నివేదిక పంపిస్తాం.

– సుచరిత, తహసీల్దార్ యాచారం

క్లుప్తంగా

బీసీ కులాలకు రాజ్యాధికారమే లక్ష్యం

ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్



హయత్‌నగర్: బీసీ కులాల ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని తొర్రూర్‌కు చెందిన వర్కల బాల్‌రాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు పడగోని అంజయ్యగౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. బాల్‌రాజ్ మాట్లాడుతూ... బీసీ కులాలకు రాజ్యాధికారం దక్కే విధంగా అన్ని వెనుబడిన కులాలను ఐక్యం చేసేందుకు తనవంతు కృషిచేస్తానని అన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీనివాసకాలనీకి చెందిన వున్న ఎల్లమ్మకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద రూ.17వేలు మంజూరయ్యాయి. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ఎల్లమ్మకు మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్ సంబంధిత సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సరిత పంతునాయక్, నాయకులు రాములు యాదవ్, చుక్క నిరంజన్‌గౌడ్, పూసల సత్యం, గుత్తి బాలస్వామి, వడ్డె వెంకటేశ్, శివకుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపన


ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న వరప్రసాద్‌రెడ్డి

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గుడితండాలో ఆదివారం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ పునఃనిర్మాణ పనులకు ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఆలయ పునఃనిర్మాణానికి ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారం అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడిగడ్డతండా ఉపసర్పంచ్ మల్లేశ్, స్థానికులు తావుర్య, చందు, లోక్య, పత్యా, వెంకటయ్య, ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత


క్రికెట్ కిట్ అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

తలకొండపల్లి: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఖానాపూర్‌లో ఆదివారం ఫౌండేషన్ సభ్యులచే క్రీడాకారులకు క్రికెట్‌కిట్, క్రీడా మెటీరియల్‌ను అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్, భరత్, నరేందర్, శివ, విజయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

మంచాల: మండల పరిధిలోని బోడకొండలో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ నర్మద ఆదివారం ప్రారంభం చేశారు. ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.25లక్షలతో రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సహకారంతో మండాలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వనపర్తి భద్రీనాథ్‌గుప్తా, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.50వేల పరిహారం ఇవ్వాలి: బీజేవైఎం

తలకొండపల్లి: వర్షాలతో పంట నష్టపోయిన రైతలను ఆదుకోవాలని బీజేవైఎం నేత అనిల్ డిమాండ్‌చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలని కోరారు. ఆదివారం ఆయన మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మామిడి కాయలు నేల రాలాయని, చేతికొచ్చిన వరిపంట నీటి పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వెంటనే నష్ట పరిహారం అందజేయాలని కోరారు.

అవినీతి ఎమ్మెల్యేలను తొలగించాలి

ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ శ్రేణుల నిరసన


యాచారం: అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు

యాచారం: దళితబంధు పథకంలో లబ్ధిదారుల వద్ద లంచాలు తీసుకున్న ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ శ్రేణులు డిమాండ్ చేశారు. దళితబంధు పథకంలో అక్రమాలు జరిగాయని స్వయంగా సీఎం కేసీఆరే ప్రకటించిన దృష్ట్యా వెంటనే బాధ్యులైన ఎమ్మెల్యేలను తొలగించడంతో పాటు వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం యాచారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరాస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ కృష్ణ, మండల అధ్యక్షుడు కొమ్ము మహేష్, నాయకులు లింగం, శ్రీకాంత్, యాదయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సుమోటోగా స్వీకరించాలి..

తలకొండపల్లి: దళితబంధు పథకంలో ముడుపుల వ్యవహారాన్ని న్యాయస్థానం సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్‌పూలే డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కిరణ్‌పూలే ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ సంఘాల నేతలు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు నారాయణ, కిరణ్, ప్రహ్లాద, శివ, రాజు, సురేష్, ఉపేందర్, అనిల్, సందీపు, సన్ని, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువుకు పెళ్లికానుక


వధువుకు పెళ్లికానుక అందిస్తున్న సత్యం

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో వివాహం చేసుకోబోయే ఆడపడుచులకు పెళ్లికానుక అందించి అండగా ఉంటామని శెట్టిపల్లి సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఎగిరిశెట్టి సత్యం అన్నారు. శెట్టిపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి ఎగిరిశెట్టి గోదాదేవి, సత్యం దంపతులు గ్రామంలో వివాహం చేసుకోబోయే అమ్మాయిలకు రూ.10116 చొప్పున పెళ్లికానుకగా అందిస్తున్నారు. అందులో భాగంగా శెట్టిపల్లి గ్రామానికి చెందిన కళమ్మ, వెంకటయ్య దంపతుల కుమార్తె అనూష వివాహం సందర్భంగా ఆదివారం ఎగిరిశెట్టి సత్యం రూ.10116 అందించారు. ఇప్పటివరకు 58 మంది ఆడపడచులకు పెళ్లి కానుక అందించినట్లు చెప్పారు.స్థానిక నాయకులు బాలయ్య, చంద్రమౌలి, అర్జున్‌రావ్, యాదయ్య, శ్రీను, జగన్, రాము తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ భరోసా' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


ఆమనగల్లు: వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నేతలు

ఆమనగల్లు: హైదరాబాద్‌లో మే 7న బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని కల్వకుర్తి నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జి కొమ్ము శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ భరోసా సభ వాల్‌పోస్టర్‌లను స్థానిక బీఎస్పీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీలను విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని ఆయన కోరారు. మే 7న నిర్వహిస్తున్న తెలంగాణ భరోసా సభకు ముఖ్యఅతిథిగా బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి హాజరవుతున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బీఎస్పీ అధ్యక్షుడు కుమార్, ఉపాధ్యక్షుడు కుమార్, సోషల్‌మీడియా కన్వీనర్ శ్రీకాంత్, నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కొంగర్‌కలాన్‌లో..

ఇబ్రహీంపట్నం రూరల్: బీఎస్పీ ఆధ్వర్యంలో మే 7న సరూర్‌నగర్ స్టేడియంలో జరగబోయే తెలంగాణ భరోస సభ వాల్‌పోస్టర్‌ను ఆదివారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ అంబేడ్కర్ చౌరస్తాలో ఆ పార్టీ నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు మహేందర్, మున్సిపల్ కార్యదర్శి జోగు స్వామి, బూత్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, భాస్కర్, గణేష్, రమేష్, కృపాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ కన్యకాపరమేశ్వరీ జయంతి


ఆమనగల్లు: వాసవీమాతకు బారసాల నిర్వహిస్తున్న మహిళలు

కడ్తాల్: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గంప శ్రీనివాస్‌గుప్తా, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీమాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వాసుదేవగుప్తా, సత్యనారాయణ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్‌గుప్తా, ఉపాధ్యక్షులు రాంచంద్ర గుప్తా, యువజన సంఘం అధ్యక్షుడు వీరేంద్ర గుప్తా, కార్యవర్గ సభ్యులు రవి గుప్తా, వీరేశ్, వంశీ, అరుణ్, చరణ్, రాంనుంతల సర్పంచ్ సోనాశ్రీను తదితరులు ఉన్నారు.

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో ఆదివారం వాసవీమాత జయంతి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా వాసవీ కన్యకా పరమేశ్వరీ మాతకు ఆలయ కమిటీ అధ్యక్షుడు రామ్మోహన్, కార్యదర్శి నర్సింహ, కోశాధికారి డా.శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అభిషేకం, హోమం నిర్వహించారు. అమ్మవారికి వెండితో చేయించిన ఆభరణాలను అలంకరించారు. సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని ఊయలలో ఉంచి బారసాల నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ వేడుకలలో ఆలయ ఫౌండర్ చైర్మన్ యాదయ్య, ఉపాధ్యక్షుడు పాండయ్య, నాయకులు రామ్మోహన్, శ్రీనివాస్, విష్ణు, యాదయ్య, కృష్ణయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల సమ్మె

ఇబ్రహీంపట్నం: తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల చేపట్టిఆన సమ్మె ఆదివార మూడో రోజు కొనసాగింది. సెలవురోజు అయినప్పటికీ ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వారు బైఠాయించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. కార్యదర్శులు వినోద్, సాయికుమార్, వెంకటేష్, రవీందర్, శివకుమార్, రాజేశ్ పాల్గొన్నారు.

పరిశ్రమల రాకతో యువతకు ఉపాధి

బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు జగదీశ్వర్

ఇబ్రహీంపట్నం: రాష్ట్ర యువత బీఆర్ఎస్ వెంటే ఉందని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కర్ణంగూడలో పార్టీ యువజన, విద్యార్థి విభాగాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఐటీ, పరిశ్రమల రాకతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఈనెల 9న చేపట్టబోయే యువ సమ్మేళనానికి అధిక సంఖ్యలో యువత తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు సుధాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి,శ్రీరామ్, శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని చరికొండ గ్రామానికి చెందిన నీలాల మంగ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని ఆదివారం స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు తాటిపర్తి ఈశ్వర్‌యాదవ్ పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. అదే విధంగా కొన్నిరోజుల క్రితం మృతి చెందిన అమడెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందించారు. నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. నాయకులు కె.యం.గౌడ్, రామకృష్ణ, శ్రీశైలం, గిరి, జగన్, తిరుపతయ్య, వెంకటేష్, పవన్ తదితరులు ఉన్నారు.

సచివాలయం తెలంగాణకు మణిహారం


మంత్రి సబితారెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి


జగదీశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ రాష్ట్ర నూతన సెక్రెటేరియట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం మంత్రి సబితారెడ్డిని ఆమె చాంబర్‌లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సచివాలయం తెలంగాణకు మణిహారం లాంటిదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, బీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ మందా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం..

ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయం అద్భుత్వ కట్టడమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన నూతన సచివాలయం ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిచేవిధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు హరీష్‌రావు, జగదీశ్వర్‌రెడ్డిని కంచర్ల సన్మానించారు.

నేడు చెక్కుల పంపిణీ

యాచారం: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి యాచారం మండల పర్యటనకు వస్తున్నట్లు తహసీల్దార్ సుచరిత తెలిపారు. మండల కేంద్రంలోని సాయి శరణం ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉదయం 11 గంటలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. మండలంలోని 24 గ్రామాల్లోని 117 మంది లబ్ధిదారులకు చెక్కులు వచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఫంక్షన్ హాల్‌కు సకాలంలో వచ్చి చెక్కులు పొందాలని కోరారు.

కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకొస్తాం

పార్టీ అధికార ప్రతినిధి భీంభరత్


లోకసభ మాజీ స్పీకర్ మీరాకుమారికి స్వాగతం పలుకుతున్న భీంభరత్

షాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్ అన్నారు. ఆదివారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో మాజీ లోకసభ స్పీకర్ మీరాకుమారికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భీంభరత్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం కులమతాల మధ్య చిచ్చుపెట్టి పరిపాలన సాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందని, నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీతోనే అందరికి సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ భార్గవ రామ్, మాజీ సర్పంచ్‌లు రవి, చెన్నయ్య, నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్, సుదర్శన్, నర్సింహులు, రవీందర్, ప్రవీణ్, రాంచందర్, మహేందర్, ఆంజనేయులు తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో యువతకు పెద్దపీట

మండల అధ్యక్షుడు రమేష్


తుర్కయంజాల్: సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

మంచాల: సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి యువత కదిలి రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ అన్నారు. ఆదివారం ఆరుట్ల గ్రామంలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి గంట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సమ్మేళన జన సమీకరణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీ పాష, నాయకులు శ్రీశైలం, రాము, మహేందర్, జంగయ్య, జంగయ్య, ఐలయ్య, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యువసమ్మేళనాన్ని విజయవంతం చేయండి..

తుర్కయంజాల్: మే 9న ఇబ్రహీంపట్నంలో నిర్వహించనున్న యువసమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంత చేయాలని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు కందాల సురేందర్‌రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కొత్తకుర్మ కార్తీక్ తెలిపారు. ఆదివారం తుర్కయంజాల్‌లో యువనాయకుతలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. యువత ఎల్లప్పుడు బీఆర్ఎస్ పార్టీ వెంటనే ఉందన్నారు. ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ అందిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు.. నరేందర్‌రెడ్డి, కార్తీక్, నిరంజన్ రెడ్డి, అయ్యప్పరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌చారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్


సమావేశంలో మాట్లాడుతున్న పత్యానాయక్

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి రూ.92.50 లక్షలు మంజూరైనట్లు మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు పత్యానాయక్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నిధులు మంజూరు చేయించారని ఆయన చెప్పారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఆమనగల్లు పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అదనంగా రూ.50 లక్షలు మంజూరు చేశారని ఆయన వెల్లడించారు. కల్లుగీత కార్మికుల భవన నిర్మాణానికి రూ.10 లక్షలు, గొర్రెల కాపరుల సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షలు, మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు అదనపు భవన నిర్మాణానికి రూ.10 లక్షలు, పూసల సంఘం భవన నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున మంజూరైనట్లు ఆయన వివరించారు. స్థానిక పట్టణంలోని రైతు వేదిక భవనం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, ఎంపీడీఓ కార్యాలయంలోని ఎమ్మార్సీ భవనం మరమ్మతుల కోసం రూ.2.5 లక్షలు మంజూరైనట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని పత్యానాయక్ అన్నారు. సమావేశంలో మున్సిపల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పంతునాయక్, ఉప్పల రాములు, గుత్తి బాలస్వామి, సయ్యద్ ఖలీల్, పూసల సత్యం, రమేశ్‌నాయక్, వడ్డె వెంకటేశ్, శివకుమార్, ఆనంద్, అఫ్రోజ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.